


# నవభూమి

జిల్లా అనుబంధం

19 ఫిబ్రవరి,2025 బుధవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


# అటవీ శాఖకు అవినీతి చెదలు

■ రూ.30 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ రేంజర్, ఎఫ్‌బిఓ



**ఇల్లందు ఫిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:** అటవీ శాఖకు అవినీతి చెదలు పట్టింది బరితెగించిన అవినీతి అధికారులు ఏకంగా కార్యాలయంలోనే లంచం తీసుకుంటూ మంగళవారం ఉదయం ఏసీబీకి పట్టుపడ్డారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి ఇల్లందు డివిజన్ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం కొమరారం లో ఏసీబీ డిఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం దాడి చేసి,కాంట్రాక్ట్ నుండి రూ 30 వేలు లంచం తీసుకుంటున్న రెంజర్, ను,బీట్ ఆఫీసర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఒక పట్టా భూమి నుండి గ్రావెల్ తోలుకునేందుకు అటవీ శాఖ రేంజ్ అధికారి ఉదయ్ కుమార్, ఎఫ్ బి ఓ నునావత్ హరిలాల్ లు 30 వేల రూపాయలు డిమాండ్ చేయగా,కాంట్రాక్టర్ ఏసీబీని ఆశ్రయించారు. లంచం తీసుకుంటు రెంజర్, బీట్ అధికారి దొరికిపోయారు. కేసు నమోదు చేసి వీళ్లిద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.కాగా యువత ఉన్నత చదువులు చదివి ఖాళీగా చాలీచాలని జీతాలకు పనిచేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించిన కొందరు జీతం తో తృప్తి పడక అత్యాశకు పోయి అవినీతికి అలవాటు పడి, ప్రజలను వేధిస్తున్నారు. ఇలా ఏసీబీ వలలో చిక్కుతున్నారు.ఎసిబి డిఎస్పీగా వై రమేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలో ఏసీబీ బాగా యాక్టివ్ గా పనిచేస్తుంది. స్వల్ప కాలంలో అత్యధిక దాడులు చేసి, అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు.కాగా జిల్లాలో కొందరు అవినీతి అధికారులు ఆదాయానికి మంచి ఆస్తులు సంపాదించారని ఆరోపణలు ఉన్నాయి వారి పై ఏసీబీ అధికారులు దృష్టి సాధించాల్సిన అవసరం ఉంది

# కొత్తగూడెంలో ఉద్రిక్తత

■ఎస్ఆర్ స్కూల్ ముందు మృతదేహంతో ధర్నా

**కొత్తగూడెం ఫిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:** ఒక స్కూల్ బస్సు క్లీనర్ మృతదేహంతో తగిన పరిహారం చెల్లించాలని మృతుని కుటుంబ సభ్యులు ట్రాలిలో మృతదేహం పెట్టి ధర్నా చేస్తున్నారు. ఇటీవల జూలూరుపాడు సమీపంలో ని పడమటి నర్సాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కొత్తగూడెం ఎస్సార్ డి జీ స్కూల్ బస్సు క్లీనర్ దేశబోయిన శ్రీనివాస్ (58)మంగళవారం కొత్తగూడెం లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. బస్ నుండి విద్యార్థులను దింపుతుండగా ట్రాలీ ఢీ కొన్నది.దీనితో గాయపడ్డ శ్రీనివాస్‌ను కొత్తగూడెం






ప్రభుత్వ ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడినుండి కొత్తగూడెం లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించారు. మంగళవారం అతను అక్కడ మృతి చెందారు.ప్రమాదం జరిగిన వెంటనే మంచి చికిత్స అందించి ఉంటే శ్రీనివాస్ బతికే వాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీనితో మృతదేహాన్ని ట్రాలీ లో ఉంచి మంగళవారం సాయంత్రం పాఠశాల సమీపంలో రోడ్డు పై రాస్తా రోకో చేశారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాస్తా రోకో వద్దకు చేరుకొని నచ్చజెప్ప పాఠశాల వాళ్ళ తో మాట్లాడుకోవాలని సూచించారు. అనంతరం కొందరు యువజన నాయకులు పాఠశాల బాధ్యులతో మాట్లాడారు. అయితే కుటుంబ సభ్యుల డిమాండ్ కు పాఠశాల బాధ్యుల హామీ కి పొంతన కుదరకపోవడం తో పాఠశాల ముందు ధర్నా కొనసాగుతోంది. మృతుడు శ్రీనివాస్ కు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. పేదవాడికి ఏదైనా జరిగితే కొత్తగూడెం లో వైద్యం అందరిని ద్రాక్షగాని మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందక శ్రీనివాసులు ప్రవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. నాలుగు రోజులు చికిత్సకి ప్రవేట్ ఆసుపత్రి రూ. 2,50,000 బిల్లు వేయగా, రూ. 85 వేలు చెల్లించి కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తీసుకువెళ్లారు.



కాగా ఏ సంబంధం లేకున్నా ఎస్సార్ డి జీ స్కూల్ బస్సు డ్రైవర్ ను మంగళవారం జూలూరుపాడ్ పోలీసులు అనవసరం గా అదుపులో ఉంచుకున్నారని అదే స్కూల్ మిగతా బస్సుల డ్రైవర్ లు అబదోళన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వారు కొత్తగూడెం ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అక్కడే ఉన్న జూలూరుపాడ్ ఎస్సై ను ఎమ్మెల్యే ఇలా ఎందుకు చేశారని ప్రశ్నించారు. వెంటనే పంపిస్తామని సమాధానం ఇచ్చారు. మృతుని కుటుంబానికి మద్దతుగా ఎందుకు వస్తున్నారంటూ మరి కొందరు తమను బెదిరిస్తున్నారని డ్రైవర్లు వాపోయారు. చుంచు పల్లి సీఐ




రాయల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు ఎప్పటిలాగే పాఠశాల వద్ద బందోబస్తూ ఏర్పాటు చేశారు.చర్చల్లో ఆందోళన లో శివశంకర్, బండి భాస్కర్, నవతన్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.క్లీనర్ మృతికి కారణమైన ట్రాలీ డ్రైవర్ను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాగా ప్రమాదానికి స్కూల్ కు ఏమిటి సంబంధం అని కొందరు ప్రశ్నిస్తున్నారు.

# రేవంత్ ప్రతీ నిర్ణయం బూమరాంగే

- రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలు ఏమయ్యాయి
- ఉపాధ్యాయులు బీజేపీకి మద్దతు పలుకుతున్నారు
- పీఆర్సీ ఏమైంది... డీఏలు ఏమయ్యాయని నిలదీత
- సీపీఎస్ విధానంపై ఎటువంటి నిర్ణయం తీసుకున్నారు
- ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీకి ఓటు వేస్తామని ఉపాధ్యాయులు చెబుతున్నారన్న బీజేపీ ఎంపీ ఈటల

**ఖమ్మం-నవభూమిబ్యూరో:** ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ అభ్యర్థి సరోత్తం రెడ్డి ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఈ ఎన్నికల ప్రచారంలో ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొని ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బీజేపీకి మద్దతు పలుకుతున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పీఆర్సీ ఏమైంది... డీఏలు ఏమయ్యాయని నిలదీశారు. సీపీఎస్ విధానంపై ఎటువంటి నిర్ణయం తీసుకున్నారని అడిగారు. గతంలో యూటీఎఫ్ అభ్యర్థిని గెలిపిస్తే ఒరిగింది ఏమీ లేదని విమర్శించారు.

బీజేపీ పాలనలో దేశం సుభిక్షమని.. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీకి ఓటు వేస్తామని ఉపాధ్యాయులు చెబుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయలకు అండగా ఉంటామని.. సమస్యల పరిష్కారానికి కొట్లాడతామని స్పష్టం చేశారు. కులాన్ని విస్మరించలేమని.. కుల గణన జరగాలన్నారు. కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే అధికారికంగా లెక్కలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రతి నిర్ణయం బూమరాంగ్ అవుతోందన్నారు. 2011 జనాభా లెక్కలకు ఇప్పటి లెక్కలకు పొంతన లేకుండా చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని.. డ్రామా కంపెనీలా చేయవద్దని హితవుపలికారు.



ఈ దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఈ దేశంలో ఎన్నడైనా ఎక్కడైనా కాంగ్రెస్ బలహీన వర్గాలకు పదవులు కట్టబెట్టిందా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో లేదా ఇప్పుడు బలహీన వర్గాలకు చెందిన నేతలు ముఖ్య మంత్రులయ్యారా అని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకుకి సిద్ధంగా ఉందని వెల్లడించారు. కానీ.. రాష్ట్ర ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన, లగచర్ల భూములు ఇలా ప్రతి విషయంలోనూ రేవంత్ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే రోజులలలో కాంగ్రెస్ ఎన్నికల హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, కొట్లాడతామని ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.

## నేటి సేవాలాల్ జయంతి వేడుక జయప్రదం చేయండి



**కొత్తగూడెం ఫిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:**-నియోజకవర్గ స్థాయిలో బుధవారం ఉదయం.10.00 గంటలకు లక్ష్మీదేవిపల్లి మండలం హరిత హెూటల్ ప్రాంగణంలో జరిగే శ్రీశ్రీశ్రీ సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలకు బంజార జాతి బిడ్డలు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్లు మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు గిరిజన సంఘ గిరిజన నాయకులు ప్రజా సంఘాల ఉద్యమకారులు ఉద్యోగులు విద్యార్థులు మేధావులు సంత్ శ్రీ సాధువులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం ఆ మహనియుడి 286వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంలేని సాంబశివరావు, జిల్లా ఉన్నతాధికారులు గిరిజన సంఘాల నాయకులు హాజరవుతున్నారు. హరిత కన్వెన్షన్ ను మాజీ కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, భూక్యా రాంబాబు, రమేష్ రాథోడ్, భానోత్ మోహన్, రమేష్ నాయక్, జర్పుల ఉపేందర్, బానోత్ సక్రు, శివ, గుగులోత్ బద్రు, మాలోత్ రామనాథం, ఉపేందర్, బట్టు ఉషన్, అంగోత్ నగేష్, దుర్గాప్రసాద్, బానోత్ పరశురాం, బానోత్ భరత్, భూక్యా వంశీకృష్ణ, భుక్య లక్ పతి తదితరులు పరిశీలించారు.

## మండలంలో జయరాజు సేవలు అందరికీ ఆదర్శం





**ఏన్కూరు, నవభూమి, ఫిబ్రవరి 18:** మండలంలో గత పది సంవత్సరాలుగా విద్యాశాఖ అధికారిగా పనిచేసిన దుగ్గిరాల జయరాజు సేవలు ఉపాధ్యాయులంతా ఆదర్శంగా తీసుకోవాలని ప్రస్తుతం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు.మండలంలో పనిచేసి కారేపల్లి బదిలీపై వెళ్లిన జయరాజు ను మంగళవారం ఉపాధ్యాయులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన జయరాజు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసి ఉపాధ్యాయులను గాడిలో పెట్టి పాఠశాలలను తీర్చిదిద్దారని కొని ఆడారు . ఉపాధ్యాయులతో, మండల అధికారులతో కలిసిమెలిసి పనిచేసి అధికారుల మన్నలను పొందారని తెలిపారు. కారేపల్లి మండలంలో అలాగే పని చేస్తూ ఉన్నతాధికారుల మన్ననలను పొందాలని కోరారు.ఉద్యోగాలలో బదిలీలు సహజమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కూరాకుల సైదయ్య, మన్మోహన్ రెడ్డి, రహీంబి, ఉపాధ్యాయులు చైతన్య భారతి, రామచంద్రు, పుల్లయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, కడియాల కిరణ్, బి శ్యామల, శ్రీదేవి ఎం నాగేశ్వరరావు చింతా రాజు, జరుపల శ్రీను, సీఆర్పీలు లచ్చిరాం కృష్ణ ప్రసాద్, శివాజీ, గిరి, లతా తదితరులు పాల్గొన్నారు.

## టూల్స్ డిజైన్ సంస్థ ఆధ్వర్యంలో
# ఎంఎస్ఎం యూనిట్ సభ్యుల శిక్షణ శిబిరం

■ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్





**భద్రాచలం పిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:** సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పొందుతున్న యూనిట్ సభ్యులు ఐకమత్యంతో కలిసి మెలిసి క్రమశిక్షణతో పరిశ్రమలు నడుపుకుంటే సంబంధిత యూనిట్లు లాభాల బాటలో నడవడమే కాక మీరు ఉపాధి పొంది పదిమందికి ఉపాధి కల్పించవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలోని వై టి సి లో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ టూల్స్ డిజైన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈ యూనిట్ సభ్యుల శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ సంస్థలో వివిధ శాఖలతో పాటు నిరుద్యోగులైన గిరిజన యువతి యువకుల సౌలభ్యం కొరకు ఎం ఎస్ ఎం ఈ పథకము ద్వారా వివిధ రకాల చిన్న తరహా పరిశ్రమలు సబ్సిడీ ద్వారా నెలకొల్పి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించడం జరిగిందని అన్నారు. యూనిట్ సభ్యులు అందరూ కలిసి కష్టపడి పనిచేసి చిన్న తరహా పరిశ్రమను బాధ్యతగా నడిపించి మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవాలని, ముడి సరుకులు అధిక ధరలకు కొనకుండా సీజనల్ ప్రకారము కొనుగోలు చేసి తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందాలని అన్నారు. మూడి సరుకులు కొనుగోలు చేసిన దగ్గర నుండి తయారుచేసిన వస్తువులు అమ్ముకునే వరకు ప్రతిదీ రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని అన్నారు. త్వరలో ఐటిడిఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ప్రారంభిస్తున్నామని, చిన్న తరహా పరిశ్రమల ద్వారా వివిధ రకాల వస్తువులు తయారు చేసుకొని అమ్మకాలు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామని అలాగే ఈ పరిశ్రమల ద్వారా తయారు చేసే ప్రతి వస్తువు ఇతర రాష్ట్రాలలో మార్కెటింగ్ చేసే విధంగా ప్రణాళికల రూపొందిస్తున్నామని, తయారు చేసే వస్తువు మంచి డిజైన్ గా తయారు చేసి సరసమైన ధరలకు అమ్మకాలు జరిగేలా చూడాలని అన్నారు. సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్ సంస్థ వారు అందించే శిక్షణను సభ్యులు శ్రద్ధ పెట్టి విని అర్థం కాకపోతే మరలా అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేసుకోని మీ పరిశ్రమలను లాభాల బాటలో నడుచుకునే విధంగా ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సీఈఓటిడి సంస్థ డైరెక్టర్ ఉదయ్ కుమార్, శిక్షకుడు విజయ్ కుమార్, జేడీఎం హరికృష్ణ ఎం ఎస్ ఎం ఈ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బండారు తులసి 8వ వర్ధంతి

■ పాల్గొన్న సిపిఎం జిల్లా నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు



**భద్రాచలం పిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను కదిలించి ప్రజా పోరాటాలు నిర్మించడమే అమరజీవి కామ్రేడ్ బండారు తులసికిచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మహిళా శాఖ కార్యదర్శి, ఐద్వా నాయకులు అమరజీవి కామ్రేడ్ బండారు తులసి 8వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల ప్రాధాన్యత మరింత పెరిగిందని అన్నారు. నేడు సమాజంలో పేదరికం, అసమానతలు, నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఈ సమస్యలపై మాట్లాడేది,పోట్లాడేది సిపిఎం మాత్రమేనని అన్నారు. దేశంలోని పాలకులు కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకు అనుగుణంగా నూతన ఆర్థిక విధానాలను అమలు చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై దేశద్రోహం ముద్రలు వేసి తప్పుడు కేసులు పెట్టి జైలకు పంపుతున్నారని ఈ నేపథ్యంలో దేశానికి కమ్యూనిస్టుల ఆవశ్యకత మరింత పెరిగిందని అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ తులసి పార్టీ మహిళా సంఘం కార్యకలాపాలతో పాటు బహుముఖ కార్యక్రమాలు వార్డు పరిధిలో నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిందని అన్నారు. సిపిఎం అఖిలభారత మహాసభలు ఏప్రిల్ నెలలో జరగనున్నాయని, ఈ మహాసభల్లో రానున్న కాలంలో పార్టీ తీసుకోవాల్సిన రాజకీయ నిర్మాణ ఎత్తుగడలపై పార్టీ కార్యకర్తలు తగు సూచనలు చేయాలని అన్నారు. ఇంకా పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, జి ఎస్ శంకర్రావు, ఎంబి నర్సారెడ్డి, ఐద్వా జిల్లా నాయకులు ఎన్ .లీలావతి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సీనియర్ నాయకులు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ పట్టణ నాయకులు ఎం వి ఎస్ నారాయణ జీవనజ్యోతి కోరాడ శ్రీనివాస్ అజయ్ కుమార్ భూపేందర్ ఐద్వా నాయకులు పూర్ణ, ఏజే గౌతమి, నాగలక్ష్మి , రాధా, సరస్వతి,తదితరులు పాల్గొన్నారు..

# జగద్గిరిగుట్ట బస్ డిపో ఏర్పాటు చేయండి.: ఆకుల సతీష్

■ బస్ డిపో ఏర్పాటు విషయం లో మాటతప్పిన ఎమ్మెల్యే వివేక్

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 18:(నవభూమి ప్రతినిధి)**జగద్గిరిగుట్ట నందు నూతన బస్ డిపో ఏర్పాటు కావాల్సిన స్థలం మరియు నిధులు కేటాయించే విధంగా చూడాలని మరియు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2017 ఎంపీ ఎన్నికల సందర్భంగా కేటీఆర్ ఎమ్మెల్యే వివేక బస్ డిపో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారనీ, తక్షణమే బస్ డిపో ఏర్పాటు కావలసిన చర్యలు తీసుకోవాలని ఐపీఎస్ అధికారిసజ్జనార్ను కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో జగద్గిరిగుట్ట బస్టాండ్ ఉదయం సాయంత్రం ట్రాఫిక్ రద్దు వల్ల జిల్లా లోకల్ బస్సుల ఇరుకైన రోడ్లు వచ్చి వెళ్లడం, పార్కింగ్ లేకపోవడం బస్సులు ఎక్కువ అవ్వడం వల్ల ప్రజలకు ప్రయాణికులకు నరకప్రాయంగా మారింది. జగద్గిరిగుట్ట బస్టాండ్ నుండి తెలంగాణ వివిధ జిల్లాలకు రోజుకి 80 బస్సులు వచ్చి వెళు తుంటాయి, అంతేకాకుండా రాత్రిపూట దాదాపు 40 బస్సులు పార్కింగ్ చేసుకోవడానికి బస్టాండ్లో స్థలం లేకపోవడం వల్ల పక్కనే ఉన్న కొండపై ఎలాంటి మౌలిక వసతులు లేకుండా డ్రైవర్లు, కండక్టర్లు బస్సులు పార్కింగ్ చేసుకొని నానా రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా బస్సులు వచ్చి వెళ్లడానికి మరియు పార్కింగ్ చేసుకోవడానికి ఇబ్బందికరమైన పరిస్థితి జగద్గిరి గుట్ట లో కలదు, అంతేకాకుండా లోకల్ బస్సులు రోజుకి 100 ట్రిప్పులు రావడం ఉదయం /సాయంత్రం ట్రాఫిక్ సమయంలో ప్రజలకి ఆర్టీసీకి ఇబ్బంది కలుగుతుంది. కావున తక్షణమే బస్ డిపో స్థలం కోసం పక్కనే ఉన్న హెచ్ఎంటి నందు సర్వేనెంబర్ 50లో 10 ప్రభుత్వ ఎకరాల స్థలం కేటాయించాలని కలెక్టర్ కి లెటర్ రాయాలని నూతన బస్టాండ్ నిర్మాణం కోసం నిధులు ప్రభుత్వం కేటాయించే విధంగా చూడాలని తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అధికారి సజ్జనార్ను వ్యక్తిగతంగా కలిసి, పరిస్థితి వివరించి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ స్థలం కేటాయింపు కోసం కలెక్టర్ లెటర్ రాస్తామని, స్థలం కేటాయించిన వెంటనే బస్ డిపో నిర్మాణానికి త కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# మినీ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 18:** బ్యాంక్ సేవలను ఖాతాదారులకు చేరువ చేయాలనే సదుద్దేశంతో గార్ల నెహ్రూ సెంటర్ లో మినీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మినీ సెంటర్ ను ఏర్పాటు చేశామని, ఖాతాదారులు మినీ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గార్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ దిలీప్ కుమార్ తెలిపారు. మంగళవారం మినీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంటర్ ను ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం లో ఏవిధంగా ఖాతాదారులకు సేవలు అందుతాయో అదే రీతిలో మినీ బ్యాంక్ లో సేవలను వినియోగించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మినీ స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా నిర్వాహకుడు బొగ్గారపు నాగేశ్వరరావు, ఖాతాదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# అడుగంటుతున్న పాకాల ఏరు

## ఆందోళనలో రైతులు





**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 18:** వేసవి కాలానికి ముందే గార్ల పాకాల ఏరు అడుగంటి పోతుండటంతో పాకాల ఏరు పరివాహక ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. పాకాల ఏరు పరివాహక ప్రాంతంలోని రైతులు సుమారు 300 ఎకరాలకు పైగా రబీ సీజన్ లో వరి పంటను సాగు పూనుకున్నారు. ఈ ఏడాది వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడంతో రబీ సీజన్ లో వరి సాగు చేస్తే సాగునీరు అందుతుందే ఆశతో పంటలు వేశామని, వరి పంట పొట్ట దశ లోకి వస్తున్న సమయంలో పాకాల ఏటిలోని నీరంతా అడుగంటి పోతుండటంతో తాము ఆందోళన చెందుతున్నామని సాగు రైతులు అంటున్నారు. మరో 15 రోజుల్లో సాగు నీరు అందకపోతే పంట పెట్టుబడుల కోసం వెచ్చించిన వేలాది రూపాయలు బుగ్గి పాలేనన్నారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నీటిని విడుదల చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఈ ద్వారా వచ్చే నీరు మహబూబాబాద్ జిల్లా లోని మహబూబాబాద్, గార్ల, బయ్యారం, డోర్నకల్ మండలాలకు సాగునీటి తో పాటు తాగునీరు అందుతుందని రైతులు పేర్కొంటున్నారు. శ్రీరాం సాగర్ నీటిని విడుదల చేయాలి రైతు శ్రేయస్సును కాంక్షించే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నీటిని విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని గార్ల సొసైటీ డైరెక్టర్ శీలం శెట్టి ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సమయంలో సాగు నీటి కోసం పాకాల ఏరు పరివాహక ప్రాంత రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు అన్ని రకాలు ఉపయోగపడుతున్న ప్రభుత్వం సాగు నీటి కోసం రైతులు పడుతున్న వెతలు గుర్తించి నీటిని విడుదల చేయాలని ఆయన కోరారు.

# విద్యా వ్యవస్థ బాగుపడితేనే రాష్ట్రం బాగుపడుతుంది

- వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 18 :** విద్యా వ్యవస్థ బాగుపడితేనే ఆ రాష్ట్రం బాగుపడుతుందని, తరగతి గదిలో విద్యార్థిని తీర్చిదిద్ది ఈ దేశ ఉత్తమ పౌరులును చేసే ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు అని, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాటుపడే ఉద్యమ స్ఫూర్తిగల వ్యక్తులను ఎన్నుకోవాలని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కార్యకర్త స్థాయి నుండి టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశానన్నారు. విద్యా పరిరక్షణ కమిటీ నల్లగొండ జిల్లా కన్వీనర్ గా పనిచేస్తూ ప్రొఫెసర్ హరగోపాల్ తో కలసి అఖిలభారత విద్యా పోరాట యాత్ర చేశానన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యావంతుల వేదిక ఉపాధ్యాయ జేఏసీలో పనిచేసి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందినప్పటికీ ఉపాధ్యాయ ఉద్యమాల్లో కొనసాగుతున్నన్నారు. గత 40 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ ఉద్యమంలో అన్ని సమస్యల పట్ల అవగాహన ఉన్నవాడిగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేసేందుకు, స్పెషల్ టీచర్స్ కు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరి చేయించేందుకు, అన్ని యాజమాన్యాలలో ఉన్న పాఠశాలలను ఒకే ఎడ్యుకేషన్ బోర్డు కిందికి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గత పది సంవత్సరాలుగా విద్యావ్యవస్థ కుంటుపడిందని, కస్తూరిబా, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని, అందులో పని చేసే సిబ్బందికి బేసిక్ జీతాలు లేవని, హెల్త్ కార్డులు లేవని, వారి జీతం 10వ తారీకు తర్వాతనే పడటం బాధాకరం అన్నారు. వాటన్నింటి సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా పనిచేస్తానన్నారు. ప్రొఫెసర్ కోదండరాం చొరవతో ప్రభుత్వంచే 25వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ కల్పించారు. భవిష్యత్తులో ప్రొఫెసర్ కోదండరాం సహకారంతో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ఎన్నికల్లో నిలబడుతున్నారని, ఓటుకు నోటు, దావత్ లు ఇచ్చి ప్రలోభాలకు గురి చేస్తున్నారని, లక్షలు ఖర్చు చేసి మంది మార్బలంతో నామినేషన్లు వేస్తున్నారు అటువంటి వారిని నమ్మొద్దని బుద్ధజీవులైన ఉపాధ్యాయులు, ఆచార్యులు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఫిబ్రవరి 27న జరగే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ఆశీర్వదించాలని పనాల గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు, ఖమ్మం జిల్లా కన్వీనర్ వి. బాబు, ఖమ్మం జిల్లా నాయకులు జంగిపల్లి రవి, బి ప్రసాద్, లేళ్ల నరసింహారావు, సర్దార్, దేవదాస్, రాజేందర్, నాగేశ్వరావు, నల్గొండ జిల్లా నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చివర దశకు చేరిన ట్రైబల్ మ్యూజియం పనులు

- మార్చి నెలలో ప్రారంభానికి సన్నాహాలు
- పనులను పరిశీలించిన ఐటీడీఏ పిఓ బి.రాహుల్



**భద్రాచలం ఫిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:** ఐటీడీఏ ప్రాంగణంలో పర్యాటకుల కోసం సిద్ధం చేస్తున్న ట్రైబల్ మ్యూజియం పనులు చివరి దశకు చేరుకున్నాయని మార్చి నెలలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు మ్యూజియం కమిటీ సభ్యులతో కలిసి మ్యూజియంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. మ్యూజియం చుట్టూ డిజైన్ గా తయారుచేసిన చెట్లను ఖాళీగా ఉన్న ప్రదేశాలలో అమర్చాలని, మ్యూజియం ద్వారం నుండి మ్యూజియం వరకు వెదురుతో తయారుచేసిన దడికి లైట్ కలర్కు



సంబంధించిన రంగులు అందంగా వేయించాలని, బాక్స్ క్రికెట్ కు సంబంధించిన పనులు ఈనెల 25 వరకు గ్రౌండ్ వర్క్ పూర్తి కావాలని, పది రోజులలో బాక్స్ క్రికెట్ గ్రౌండ్ పూర్తిస్థాయిలో నిర్మాణం జరగాలని అన్నారు. అలాగే మ్యూజియం సందర్శించడానికి వచ్చే సందర్శకుల కొరకు వివిధ రకాల తినుబండారాలకు సంబంధించిన స్టాల్స్ కొరకు ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని వర్షాకాలంలో కూడా ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో గ్రావెలింగ్ చేయాలని డి ఈ కి ఆదేశించారు. ఇంకా ఏమైనా మిగిలిపోయిన పనులు ఉంటే త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని మ్యూజియం నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏటీడీఓ అశోక్ కుమార్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, డి ఈ హరీష్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై జనసేన పోరాటం

- శేరిలింగంపల్లిలో ఎక్కడి సమస్యలు అక్కడే
- అభివృద్ధిని పట్టించుకోని అధికార యంత్రాంగం
- జనసేన శేరిలింగంపల్లి ఇంచార్జ్ డాక్టర్ మాధవ రెడ్డి

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 18:** ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి ప్రజా క్షేత్రంలోకి వెళతామని జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ కొత్త మాధవరెడ్డి వెల్లడించారు. ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారని, అభివృద్ధిని అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో జనసేన పార్టీని ఎన్నికల కమిషన్ చేర్చి సింబల్ ను రిజర్వ్ చేసినందుకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం హుడా కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ మాధవ రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో సమస్యలు, అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని పేర్కొన్నారు. అధికారులను కలిసి ఫిర్యాదు చేసిన కూడా చర్యలు చేపట్టడం లేదని, ప్రజా ప్రతినిధులు శంకుస్థాపనలు చేసిన పనులు మొదలు పెట్టడం లేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయిపోతుంటే కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల ధన దాహానికి అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని విమర్శించారు. వందల కోట్ల పన్నులు వసూలు చేస్తూ కూడా అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్య వహిస్తున్నారని అన్నారు. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను పట్టించుకోవడం లేదని, రోడ్లను తవ్విన కాంట్రాక్టర్లు మరమ్మతులు చేయడం లేదని, ఎక్కడ చూసినా రోడ్లు గుంతలమయంగా తయారయ్యాయని తెలిపారు. అభివృద్ధి పనులు చేయవలసిన అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రారంభించిన పనులు శంకుస్థాపనలకే పరిమితం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారినా అధికారులు మారినా అక్రమ కట్టడాలు మాత్రం ఎక్కడా ఆగడం లేదని అన్నారు. జీహెచ్ఎంసీ ఆదాయానికి గండికొడుతూ వందల సంఖ్యలో అక్రమ భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపైన ప్రజల తరపున ప్రశ్నించడానికి శేరిలింగంపల్లి జనసేన ఆధ్వర్యంలో "నమస్తే శేరిలింగంపల్లి" అనే నిదానంతో ప్రజల్లోకి వెళ్తున్నామని డాక్టర్ మాధవరెడ్డి ప్రకటించారు. ఈ సమావేశంలో చందానగర్ డివిజన్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వులిసి శ్రీనివాసరావు, శివ, పంతం రంగా శ్రీనివాస్, గుంటూరు శ్రీనివాస్, జన సైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో ఉచిత కంటి పరీక్షల శిబిరం



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 18 :** ఎర్రుపాలెం ఎస్సీ కాలనీ (రామచంద్ర పురం)లో మంగళవారం ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో దేవరకొండ కోటేశ్వరరావు ఇంటి వద్ద మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ కోటేశ్వరరావు మాట్లాడుతూ సుమారు 150 మంది పేద ప్రజలు కంటి పరీక్షలు నిర్వహించు కున్నారని తెలిపారు.కంటి పరీక్షలు నిర్వహించుకున్న పేదలకు ఉచితంగా మందులు అందించారని తెలిపారు.కంటి వైద్య నిపుణులు డాక్టర్ దేవేంద్ర, మాట్లాడుతూ తమ శరత్ మాక్స్ కంటి ఆస్పత్రి నందు అత్యాధునిక యంత్రాలు ఉపయోగించి సర్జరీ లేకుండా,కుట్లు లేకుండా కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు.40 సంవత్సరాలు అనుభవం కలిగిన వైద్యులు తమ ఆస్పత్రిలో ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది ప్రశాంత్,పాష,బిజెపి మండల అధ్యక్షుడు నూతక్కి నరసింహారావు,పుప్పాల బోల్లయ్య,కన్నా రామకృష్ణ,బాణావత్ ప్రేమ్ కుమార్,ఈశ్వరయ్య,కృష్ణారెడ్డి,కత్తి రవి, కందుకూరి కృష్ణయ్య,వేల్పులు మోహన్ రావు,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యరధి డిగ్రీ కాలేజ్‌లో రక్తదాన శిబిరం

## 50 మంది విద్యార్థులు రక్తదానం

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18 (నవభూమిప్రతినిధి):** ఎలియాస్ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తెలంగాణ స్టేట్ బ్రాంచ్ సహకారంతో భాగ్యరధి డిగ్రీ కాలేజ్, కుత్బుల్లాపూర్‌లో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది. విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది, వాలంటీర్లు ప్రాణాలను కాపాడే ఈ మహోన్నత కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది, సాయంత్రం 5 గంటల వరకు 50 మందికి పైగా రక్తదానం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ నుంచి వచ్చిన అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది రక్తదానం ప్రక్రియను అన్ని భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సమర్థవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ డా. కె. పిచ్చి రెడ్డి మాట్లాడుతూ, రక్తదానం అత్యంత స్వచ్ఛమైన మానవ సేవా కార్యక్రమం. యువ దాతలను చైతన్యపరచిన భాగ్యరాధి డిగ్రీ కాలేజ్, ఎలియాస్ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థలకు కృతజ్ఞతలు. రక్తదానం ద్వారా అనేకమంది ప్రాణాలను రక్షించవచ్చు.భాగ్యరధి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీ చల్లా గోవింద రెడ్డి శిబిరంలో పాల్గొని,మా విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా రక్తదానం చేయడం మా కాలేజీకి గర్వకారణం. ఈ శిబిరం విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. అని అభిప్రాయపడ్డారు.భాగ్యరధి డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ,"ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు యువతలో సేవా భావాన్ని పెంపొందించడానికి ఎంతో సహాయపడతాయి. రక్తదానం అనేది ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడే గొప్ప పరిణామం. మా కాలేజీ విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనడం హర్షణీయమైన విషయం. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలను మా కాలేజీలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం. అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నెవలి వెంకట్ రెడ్డి, కూచిపూడి రామకృష్ణ, గంధం రమేశ్ బాబు పాల్గొని, రక్తదాతల సేవా భావాన్ని ప్రశంసించారు.ఎలియాస్ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ సబ్బర్ తౌసీఫ్ మాట్లాడుతూ,ఇది కేవలం ప్రారంభం మాత్రమే. రాబోయే వారాల్లో కుత్బుల్లాపూర్‌లో మరిన్ని రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. ఎక్కువ మందిని రక్తదానానికి ప్రేరేపించడం మా లక్ష్యం. అని తెలిపారు.

# దమ్మపేట, ములకలపల్లి మండలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట ఫిబ్రవరి 18 నవభూమి:** దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం ప్రజాపాలన నిర్వహించిన తరువాత ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ములకలపల్లి మండలంలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులతో సమీక్ష నిర్వహించారు. గుట్టగూడెం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేటేటి నరసింహరావు అనారోగ్యంతో చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ములకలపల్లి మండలకేంద్రంలో వంజరపు ఉమేష్ కుమారుడు ని పరామర్శించారు. ఏదైనా అవసరం ఉంటే తెలియజేయాలని సూచించారు. అనంతరం పూకే వారి మొదటిపుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని దీవించారు. దమ్మపేట మండలం కొడిసెలగూడెం గ్రామంలో నక్కా బుల్లియ్య తిరుపతమ్మ దంపతుల కుమారుని వివాహవేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. జగ్గారం గ్రామంలో కుర్సం రాములమ్మ గుండెపోటుతో మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి ఘననివాళి అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు.

# వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగానికి కీలక పాత్ర

- క్రిటికల్ మినరల్స్ మైనింగ్‌లో అవకాశాలపై సింగరేణి అధ్యయనం
- ఎంఈఏఐ జాతీయ సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్






**కొత్తగూడెం ఫిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:**-మన దేశాన్ని 2047 నాటికి అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని ముఖ్యంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో ఉన్న అవకాశాలపై సింగరేణి ఆధ్వర్యంలో అధ్యయనానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా ఈ రంగంపై దృష్టిసారిస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో బొగ్గు, ఇనుము తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతోందని, రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్ కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో "ఖనిజ అన్వేషణ: ఆత్మనిర్భర్ వికసిత భారత్ 2047 వైపు ముందడుగు" అన్న అంశంపై హైదరాబాద్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. థియం, కోబాల్ట్, నికెల్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణ చేపట్టడం ద్వారా భవిష్యత్ టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడిన వాళ్లం అవుతామన్నారు. ముఖ్యంగా మన దేశాన్ని 2070 నాటికి నెట్ జీరో గా మార్చాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రస్తుతం అత్యవసరమన్నారు. వీటి కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ అనుమతుల జారీని వేగవంతం చేయడం ద్వారా ముందడుగు వేయొచ్చన్నారు. అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ లాంటి అత్యాధునిక సాంకేతికతలను మైనింగ్లో విస్తృతంగా ఉపయోగించుకోవాలన్నారు. అక్రమ మైనింగ్ను నిరోధించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడవచ్చన్నారు. ఈ సదస్సులో ఎన్ ఎం డీ సీ డైరెక్టర్(కమర్షియల్) వి.సురేశ్, డైరెక్టర్ (టెక్నికల్) , ఎంఈఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ వినయ్ కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్, సలహాదారు ఎ.కె.శుక్లా, విశ్రాంత డైరెక్టర్ సత్పతి, ఎన్ ఎల్ సీ విశ్రాంత సీఎండీ సురేంద్ర మోహన్ మాట్లాడారు. సింగరేణి జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, ఎంఈఏఐ సభ్యులు, మైనింగ్ రంగ నిపుణులు పాల్గొన్నారు.

# నుమాయిష్‌లో సింగరేణి సేవా సమితి స్టాల్‌కు ద్వితీయ బహుమతి

- సీఎండీ ఎన్.బలరామ్ అభినందనలు



**హైదరాబాద్ /కొత్తగూడెం ఫిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) లో సింగరేణి సేవా సమితి ఏర్పాటు చేసిన మహిళా శక్తి మార్కెట్ స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్ కు ద్వితీయ బహుమతి లభించింది. నుమాయిష్ లో మొత్తం 2200కు పైగా స్టాల్స్ను ఏర్పాటు చేయగా ఇందులో ప్రభుత్వ విభాగంలో సింగరేణి సేవా సమితి స్టాల్ కు బహుమతి లభించింది. సోమవారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. స్టాల్ డెకరేషన్, వస్తు విక్రయాలు జరుగుతున్న తీరు, సందర్శకుల అభిప్రాయాలు తదితర అంశాలను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు ఉత్తమ స్టాల్స్ను ఎంపిక చేసినట్లు సొసైటీ నిర్వాహకులు వెల్లడించారు. నుమాయిష్ లో ప్రదానం చేసిన బహుమతిని ఈడీ (మార్కెటింగ్), జీఎం(కో ఆర్డినేషన్), సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు ఎస్డి.ఎం.సుభానీ, పీఆర్వో , సేవా సమితి కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ లు సీఎండీ ఎన్.బలరామ్కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సింగరేణి స్టాల్కు బహుమతి ద్వారా గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లోనూ మహిళల స్వయం ఉపాధి కోసం సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణలు అందజేస్తున్నామన్నారు. అలాగే స్వయంగా యూనిట్లు ఏర్పాటు చేసుకున్న మహిళల వస్తువులను విక్రయించేందుకు వీలుగా హైదరాబాద్ నుమాయిష్ లో ప్రతీ ఏటా స్టాల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే కాకుండా ఉప్పల్ శిల్పారామంలోనూ సేవా సమితి స్టాల్ ద్వారా సేవా ఉత్పత్తులను విక్రయించేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతీ యువకులకు కూడా సంస్థ తరఫున వృత్తి శిక్షణలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. 45 రోజుల పాటు సాగిన నుమాయిష్ లో సింగరేణిని లోని 10 ఏరియాలకు చెందిన మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు 6 లక్షలకు పైగా విలువ చేసే క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగ్లు, మగ్గంపై తయారీ చేసిన ఉత్పత్తులను విక్రయించారు. తమకు గత 20 ఏళ్లుగా నుమాయిష్ లో స్టాల్స్, హైదరాబాద్ లో వసతి ఏర్పాటు చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి సేవా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మైలారం పాఠశాలకు క్రీడా దుస్తులు పంపిణీ





**ఆళ్లపల్లి ఫిబ్రవరి 18 నవభూమి:** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మైలారం నందు ప్రభుత్వం చే వచ్చినటువంటి స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క పంపిణీ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఆయా దుస్తులు విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ యొక్క దుస్తులు పంపిణీ కార్యక్రమంలో క్రీడల గురించి విద్యార్థులకు క్రీడలు యొక్క ఆవశ్యకత గురించి చెప్పడం, ఈ యొక్క దుస్తులు ప్రభుత్వం వారు ఉచితంగా పాఠశాల విద్యార్థులకు ఎంతో ఖర్చుపెట్టి ఉచితంగా గిరిజన విద్యార్థులకు అందించడం చాలా గొప్ప కార్యక్రమం అని ఇలాంటి ఎన్నో వసతులు కల్పిస్తున్నటువంటి ఐటీడీఏ పీఓ గారికి మరియు డిడి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి కుమార్, రాజా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు



**జూలురుపాడు,ఫిబ్రవరి 18 (నవభూమి ప్రతినిధి):**-ప్రకృతిని చెరబట్టి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న అక్రమార్కుల పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన మరుసటి రోజే స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి ఆధ్వర్యంలో ఇసుక దొంగలను పట్టుకొని శభాష్ అనిపించుకున్నారు. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని కరివారిగూడెం గ్రామ శివారు లో గల పెద్ద వాగు నుండి మంగళ వారం ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిని పోలీసులు గుర్తించి అదుపులో తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ భూక్య జస్వంత్,రాచబండ్ల కోయగూడెం గ్రామానికి చెందిన జెసిబి డ్రైవర్ పద్దం హరి ఇసుక సరఫరా చేస్తూ మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న కొమ్ముగూడెం గ్రామానికి చెందిన భూక్య సక్రాం తో పాటు జేసిబి,ట్రాక్టర్ వాహనాలను స్వాధీనం చేసుకుని విచారించి సుజాతనగర్ గ్రామానికి చెందిన జెసిబి యజమాని తవుడోజు రమేష్,కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని భూక్య కిషన్ అనే ఐదుగురు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక,మట్టి తోలకాలు జరిపే వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలియజేశారు.

# కమ్యునిజానికి నిలువెత్తు రూపం కాసాని ఐలయ్య

■ ఘన నివాళి అర్పించిన వామ పక్షాలు



**జూలురుపాడు,ఫిబ్రవరి 18 (నవభూమి ప్రతినిధి):**-పీడిత ప్రజల సమస్యల పై సమర శీల పోరాటాలు నిర్వహించి చివరి శ్వాస వరకు ప్రజా పోరాటాలలో నిలిచిన నికార్సైన కమ్యూనిస్ట్ నేత కాసాని ఐలయ్య అని వామపక్ష పార్టీ ల నేతలు ముక్త కంఠంతో కీర్తించారు. మంగళ వారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ అధ్యక్షతన కాసాని ఐలయ్య సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సుజాత నగర్ కేంద్రంగా 50 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాణానికి ఇళ్ల స్థలాలు,కూలిరేట్ల పోరాటాలు నిర్వహించి పీడిత ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర కాసాని ఐలయ్య దని కీర్తించారు. 1980 దశకంలోనే జూలూరుపాడు మండలంలో పోడు భూముల పోరాటానికి నాయకత్వం వహించి,ప్రతి కార్యకర్తను పేరు పెట్టి పిలువ గల గొప్ప నాయకుడని యాది చేసుకున్నారు.రెండు దశాబ్దాల పాటు సర్పంచ్ గా సేవలందించి పీడిత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నాయకుడు కాసాని ఐలయ్య అని అన్నారు. ఐలయ్య మరణం కమ్యునిస్టు ఉద్యమానికి తీరని లోటని, ఆయన ఆశయం కోసం పోరాడటమే ఘన నివాళి అన్నారు. ఆయన చిత్రపటానికి వామపక్ష నాయకులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్,సిపిఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ,సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజు రమేష్, సి పి ఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వల్లమల్ల చంద్రరావు,బానోత్ ఈశ్వర్, సిపిఐ మండల నాయకులు ఎల్లంకి మధు,చాంద్ పాషా,గార్లపాటి వీరభద్రం,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ఏదులాపురం గోపాలరావు,బోడ అభిమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు





**ఏర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 18:** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మంగళవారం స్పెషలాఫీసర్ సరిత ఆధ్వర్యంలో ఫేర్వెల్ వేడుకలను విద్యార్థులు,ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంఈఓ బి మురళీ మోహనరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా ఉపాధ్యాయు లు,విద్యార్థులు చదువులతల్లి సరస్వతి దేవి,అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు,పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థు లు మంచి క్రమశిక్షణతో ఉంటూ చదువులలో బాగా రాణిస్తున్నారని అన్నారు.తల్లి దండ్రులు ఏ ఆశయంతో తమ పిల్లలను ఇక్కడ చదివిస్తున్నారో తెలుసుకొని వారి ఆశయాలను తీర్చే విధంగా విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అందుకని విద్యార్థులు ఉన్నతమైన ఆశయంతో తల్లిదండ్రులకు,పాఠశాలకు,ఎర్రుపాలెం మండలానికి మంచి పేరు తేవాలని, విద్యలో ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన పెద్దలను ఆకర్షించాయి.విద్యార్థులు ఎంతో ఆహ్లాదంగా ఈ కార్యక్రమంలో పాల్గొని పాటలకు డాన్స్ చేస్తూ తమ టాలెంటును ప్రదర్శిస్తూ ఆనందించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రత్యేక అధికారి సరిత హాజరైన పెద్దలకు వివరించారు.ఈ సమస్యలను వారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, కడియం శ్రీనివాసరావు,షేక్ ఇస్మాయిల్, గుడేటి బాబురావు,జానకి శివ,దేవరకొండ శ్రీను,మొగిలి అప్పారావు,కంచర్ల వెంకట నరసయ్య,కొప్పు పరమేశ్వరరావు,బుచ్చి బాబు,షేక్ బాజీ,కొండ,సిపిఎం మండల కార్యదర్శి ప్రభాకర్,ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కృష్ణయ్య ఆశయ సాధనకు పునరంకితమవుదాం



**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 18:** సుదీర్ఘ కాలం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కమ్యూనిస్టు పార్టీ విస్తరణ కోసం పనిచేసిన హనుమంతు కృష్ణయ్య ఆశయ సాధనకై పునరంకితం కావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. హనుమంతు కృష్ణయ్య 20వ వర్థంతి మంగళవారం కామంచికల్ లో నిర్వహించారు. ఆయన స్తూపం వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ తుదిశ్వాస వరకు ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధి కోసం కృషి చేశారని, అనేక నిర్బంధాలు ఎదురైనా ఎర్ర జెండా నీడనే ముందుకు సాగారన్నారు. ప్రస్తుతం పేద, మధ్యతరగతి ప్రజలను పట్టించుకునే స్థితిలో పాలక వర్గాలు లేవని హేమంతరావు ఆరోపించారు. కార్పొరేట్ సేవలో మోడీ ప్రభుత్వం తరిస్తుందని ఆయన తెలిపారు. దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని, ఇది భవిష్యత్తులో దేశంలో అంతర్యుద్ధానికి దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలను వాడ వాడలా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మంలో చారిత్రిక సభ జరగనుందని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించడమే అమరులకు మనమిచ్చే సరైన నివాళి అన్నారు. ఈ వర్థంతి కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, మందడపు రాణి, జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్, బోజడ్ల సూర్యం, హనుమంతు కృష్ణయ్య తనయుడు హనుమంతు రాము, బత్తిని సీతారాములు, బొప్పి గాంధీ, కాళంగి మోహన్రావు, వెంకటకృష్ణారావు, ఎస్ కె షాహీన్, యాదాల లింగయ్య, నూర్షి, శారద, లక్ష్మి, వెంకటకృష్ణ, ఉపేందర్, శంకర్, సోమ్లా స్థానిక నేతలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ బాల మేళా పోటీలు






**జూలూరుపాడు,ఫిబ్రవరి 18 (నవభూమి ప్రతినిధి):**–జూలూరుపాడు కాంప్లెక్స్ పరిధిలో గల 13 పాఠశాలల స్థాయి ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యా, భాష సామర్థ్యంలో విద్యార్థులకు బాలమేళా పోటీలను మంగళ వారం స్థానిక పెండ్యాల భాగ్యమ్మ స్మారక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వేదికగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ప్రధానోపాధ్యాయులు నేతాజీ అధ్యక్షత వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి జుంకీ లాల్ హాజరయ్యారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్ స్థాయి లో మంచి ప్రతిభ కనబరిచిన పాఠశాల లకు సైతం బహుమతులు అందజేశారు.ప్రథమ స్థానంలో ఎర్ర తండా,ద్వితీయ స్థానంలో గుండె పుడి,తృతీయ స్థానంలో వెంగన్నపాలెం పాఠశాలలు ఎంపికయ్యాయి.విద్యార్థులకు నిర్వహించిన తెలుగు,గణితం,ఆంగ్లం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల మేళా మానిటరింగ్ టీం కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మీ నరసయ్య, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీను, భాస్కర్,సరిత, నరసింహారావు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుని మృతి



**జూలూరుపాడు,ఫిబ్రవరి 18 (నవ భూమి ప్రతినిధి):**–సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మరణించిన సంఘటన మండల కేంద్రంలో జరిగింది.స్థానిక ఒంటి గుడిసె క్రాస్ రోడ్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని మరణించినట్లు సమాచారం.మృతుని వద్ద ఉన్న ఆధారాలు గుర్తించిన అనంతరం ఎస్సై బాదావత్ రవి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.చంద్రుగొండ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ఇస్రం శేఖర్ బాబు (30) ఖమ్మంలో ఉన్న తన తమ్ముడు కుమారస్వామి వద్దకు ఖమ్మం వెళుతున్న క్రమంలో సంఘటన జరిగినట్లు వివరించారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.శేఖర్ బాబు తల్లి రాంబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవి తెలిపారు.

# హై టెన్షన్ తీగల వద్ద మంటలు పెట్టవద్దు

## ■ రూరల్ తహశీల్దార్ రాం ప్రసాద్







**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 18:** హై టెన్షన్ తీగల వద్ద రైతు సోదరులు మంటలు పెట్టవద్దని ఖమ్మం రూరల్ తహసీల్దార్ పిల్లి రాం ప్రసాద్ మంగళవారం తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలో పలు ప్రాంతాల్లో నుంచి హై టెన్షన్ తీగలు వెళ్తున్నాయని, ఆ తీగల కింద, తీగల దగ్గరలో వరి, పత్తి, మిరప, కంది, చెరుకు తదితర పంటలను కోసిన తర్వాత మిగిలిన చెత్త, వ్యర్థ పదార్థాలకు నిప్పు పెట్టడం వల్ల పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నదని రాం ప్రసాద్ తెలిపారు. హై టెన్షన్ వైర్ కు దగ్గరలో ఎటువంటి పంటలు, చెట్లు, మొక్కలు నాట రాదని విజ్ఞప్తి చేశారు. తీగల క్రింద వ్యవసాయ బావులు తవ్వడం, పొడవైన లోహపు పైపులు, లారీలు, ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు తీగల కింద నుంచి తీసుకపోవద్దని విజ్ఞప్తి చేశారు. మంటల వల్ల ప్రమాదం సంభవిస్తే ప్రభుత్వ రంగ ఆస్తులు నష్టపోవడమే కాకుండా భారీ స్థాయిలో ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనంలో ఉంచుకొని రైతు సోదరులు, వ్యవసాయ కూలీలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. విద్యుత్ ప్రవాహమునకు ఎటువంటి అంతరాయము ఏర్పడినా 08742-296822, 8333988856, 6300136282 నెంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# పదో తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు

## ■ కలెక్టర్ జితేష్ వి. పాటిల్






**కొత్తగూడెం ఫిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:** పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకాలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని అంబేద్కర్ భవన్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత కలెక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. కేవలం పదవ తరగతి మాత్రమే ప్రామాణికంగా తీసుకోరాదని, పదవ తరగతి అనేది ఒక మెట్టు మాత్రమే పదవ తరగతి తర్వాత అనేక కోర్సులు చేయాలని అన్నారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే లక్ష్యాలను సాధించుకోవచ్చని అన్నారు. తాను కూడా విద్యార్థి దశలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని,పదవ తరగతి చదువుకునేటప్పుడు ఒక మంచి ఇంజనీర్ అవుదామని అనుకున్నాను, తర్వాత నా లక్ష్యాలను మార్చుకొని పట్టుదలతో చదివి ఐఏఎస్ సాధించానని తన అనుభవాన్ని విద్యార్థులతో కలెక్టర్ పంచుకున్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ హవర్స్, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను నియమించి నిపుణులతో ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజులే సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు టీవీ, ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులు పై ప్రత్యేక దృష్టి సాధించాలని, హాస్టల్లో విద్యార్థులను హాస్టల్ వార్డెన్లు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ అందించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం విద్యాశాఖ రిసోర్స్ పర్సన్ లు సైదులు, నాగరాజు శేఖర్, నాగరాజు, విజయ భాస్కర్, శ్యాం చందర్ రావు లు విద్యార్థులకు శిక్షణ తరగతుల్లో వివిధ సబ్జెక్టుల్లో మెలకువలు నేర్పారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని అనసూర్య, ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు హనుమంతరావు, సునీత, హెచ్ డబ్ల్యు ఓ లు గజ్వేల్ శ్రీనివాస్, పద్మావతి, శశిరేఖ, కౌసల్య,రామ నరసయ్య, స్వప్న, కార్యాలయ సిబ్బంది నరసింహారావు, పార్వతి శశికళ, హేమంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సిఐ రాజేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన వివేకానంద నగర్ బీజేపీ డివిజన్ నాయకులు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 18, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి సిఐ గా నూతన బాధ్యతలు చేపట్టిన రాజేష్ ను మంగళవారం భారతీయ జనతా పార్టీ వివేకానంద నగర్ డివిజన్ నాయకులు కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నూతన ఇన్స్ పేక్టర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సహకరించాలని, నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సతీష్ రెడ్డిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ వంశీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి నేతలు మల్లికార్జున్ రెడ్డి, సిహెచ్.వేణుగోపాల్, బి.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. సిఐగా బాధ్యతలు చేపట్టిన రాజేష్కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.